TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 283 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.09.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కోడంగల్ నియోజకవర్గాన్ని బంగారు తునకగా మారుస్తా : సీఎం రేవంత్ రెడ్డి




అమృత్ తెలంగాణ: తన సొంత నియోజకవర్గమైన కోడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటిస్తున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన కోడంగల్ చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ..తన రాజకీయ ప్రస్థానంలో కొడంగల్ కార్యకర్తల త్యాగాలు మరువలేనివని అన్నారు. కృష్ణా జలాలతో కోడంగల్ భూములను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. కోడంగల్ లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తిరుపతి తరహాలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాల కోసం 430 పడకల భారీ ఆస్పత్రిని త్వరలోనే నిర్మిస్తామని అన్నారు. ఒకప్పుడు చదువు కోసం పక్క ఊర్లకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కాలేజీలతో పాటు సైనిక్ స్కూల్ కూడా ఇక్కడ ఏర్పాటు అవుతున్నాయని వెల్లడించారు. అలాగే, లగచర్ల వద్ద 2,300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్, రాబోయే ఆరు నెలల్లో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. వికారాబాద్ రైల్వే లైన్ పనులు 90% పూర్తయ్యాయని, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి కొడంగల్ వరకు భారీ రహదారిని నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. 2009లో మీరు నాటిన మొక్క నేడు చెట్టుగా మారిందని, ఆ చెట్టును మీరే కాపాడుకోవాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి కొడంగల్‌లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి, నియోజకవర్గాన్ని బంగారు తునకగా మారుస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ నిశ్చయం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..పలు బీసీ కులాల పేర్లు మార్పు





అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ కమిషన్ సమర్పించిన సిఫార్సుల మేరకు పలు కులాల పేర్లను మారుస్తూ, మరికొన్ని కులాలకు గౌరవప్రదమైన పర్యాయపదాలను జోడిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. బీసీ జాబితాలోని గ్రూప్-ఎ , గ్రూప్-డీ విభాగాల్లో ఈ మార్పులు చేపట్టింది. ఈ క్రమంలో గ్రూప్-ఏ లోని వరుస సంఖ్య 7లో ఇప్పటి వరకు ఉన్న 'దొమ్మర' అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'గడ వంశీయ' అనే పేరును అధికారికంగా ఖరారు చేసింది. అలాగే, వరుస సంఖ్య 18లో ఉన్న 'పిచ్చకుంట్ల' అనే పదాన్ని మారుస్తూ, ఇకపై ఆ కులాన్ని 'వంశ రాజ్'గా వ్యవహరించాలని నిర్ణయించింది. వరుస సంఖ్య 4లో ఉన్న బుడబుక్కల కులానికి 'శివ క్షత్రియ' అనే పదాన్ని పర్యాయపదంగా చేర్చడం ద్వారా, రికార్డుల్లో వీరిని ఇకపై 'బుడబుక్కల, శివ క్షత్రియ'గా నమోదు చేయనున్నారు. అదేవిధంగా వరుస సంఖ్య 5లో ఉన్న 'వన్నార్'అనే పదాన్ని తొలగించి, ఆ స్థానంలో 'ధోబీ' అనే పదాన్ని చేర్చడం ద్వారా మొత్తంగా వీరిని 'రజక, చాకలి, ధోబీ'గా పేర్కొంటారు. వీటితో పాటు సీ గ్రూప్-డి విభాగంలో కూడా ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. ముఖ్యంగా వరుస సంఖ్య 29లో ఉన్న 'శూద్ర కులం' అనే పదాన్ని ప్రభుత్వం రికార్డుల నుంచి పూర్తిగా తొలగించి, దాని స్థానంలో 'తమ్మలి (బ్రాహ్మణేతర)'గా పేరు మార్చింది. అలాగే వరుస సంఖ్య 5లో ఉన్న కులానికి 'మేరు' అనే పదాన్ని అదనంగా జోడించి, ఇకపై వీరిని 'మేర, మేరు, చిప్పోలు'గా గుర్తించాలని నిర్ణయించింది.

## పేదలకు అండగా ఎన్ఎఫ్‌బీఎస్

### కుటుంబ పెద్ద మరణిస్తే రూ.20 వేల ఆర్థిక సాయం

### 2025-26లో 15,420 మంది లబ్ధిదారులు

### ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం




అమృత్ తెలంగాణ: పేద కుటుంబాల్లో ఆర్థిక ఆధారమైన వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం తీవ్రమైన ఇబ్బందుల్లో పడకుండా వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 1995లో నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (చీఖీదరే)ను తీసుకొచ్చింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం కింద కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఒకేసారి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తారు. బీఆర్ఎస్ పాలనలో ఈ పథకం నిర్లక్ష్యానికి గురైంది. ఈ పథకాన్ని ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడంతో రెండున్నర ఏండ్లలో భారీ సంఖ్యలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందింది. 2022-23లో కేవలం 603 మందికి మాత్రమే సాయం అందగా, 2023-24లో 577 మందికి మాత్రమే ప్రయోజనం కలిగింది. 2014-15 నుంచి 2024-25 వరకు మొత్తం 20,663 మంది లబ్ధిదారులకు సాయం అందగా, కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే ఏకంగా 15,420 మంది లబ్ధిదారులకు రూ.30.84 కోట్ల ఆర్థిక సహాయం అందింది.

**అర్హులు దరఖాస్తు చేసుకోండి : పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి అర్హులైన బీపీఎల్ కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కోరారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించామన్నారు. పేద కుటుంబాలకు కష్టసమయంలో భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమనీ, అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం చేరేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

**కావలసిన పత్రాలు**

8బీపీఎల్ సర్టిఫికేట్

8కుటుంబ పోషకుడి మరణ ధృవీకరణ పత్రం

8గుర్తింపు పత్రం( ఆధార్, రేషన్ కార్డు మొదలైనవి)

8మరణించిన వారి వయస్సు ధృవీకరణ పత్రం.

**అర్హతలు**

8మరణించిన వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలి.

8మరణించిన ఏడాది లోపు దరఖాస్తు చేసుకోవాలి

8సహజ, ప్రమాదవశాత్తు మరణాలు రెండింటినీ కవర్ చేస్తుంది.

8మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

8ఆఫ్‌లైన్‌లో అయితే... స్థానిక తహసీల్దార్, సబ్-డివిజనల్ అధికారి లేదా సాంఘీక సంక్షేమ శాఖ ద్వారా

## సీఎంగా రేపే విజయ్ ప్రమాణ స్వీకారం




అమృత్ తెలంగాణ: తమిళనాడులో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర పడింది. టీవీకేకు కాంగ్రెస్, వీసీకే, లెఫ్ట్ పార్టీలు కూడా తమ మద్దుతును ప్రకటించాయి.

దీంతో టీవీకే మొత్తం 120 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకుంది. ఇదే విషయాన్ని లోక్‌భవన్‌లో గవర్నర్‌తో సమావేశమైన టీవీకే పార్టీ చీఫ్ విజయ్ చర్చించారు. ఈ క్రమంలో తమకు 120 మంది ఎమ్మెల్యే మద్దతు ఉందని విజయ్ గవర్నర్‌కు లేఖలు అందజేశారు. కాంగ్రెస్, లెఫ్ట్, VCK, IUML\ మద్దతుతో 120కి పెరిగినట్టు వివరించారు. దీంతో రాష్ట్రంలో టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. ఇక గవర్నర్ అనుమతితో లైన్ క్లియర్ కావడంతో సీఎంగా శనివారం ఉదయం 11కి నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విజయ్ ప్రమాణం స్వీకారం చేయనున్నట్టు తెలుస్తోంది.

## కాంగ్రెస్‌తో డీఎంకే పొత్తు కట్



అమృత్ తెలంగాణ: తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయినా విషయం తెలిసిందే. ఈక్రమంలో డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇండియా బ్లాక్ కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌తో పొత్తు ముగిసినట్లు డీఎంకే ప్రకటించింది. అయితే ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు డీఎంకే, కాంగ్రెస్ కలిసి ప్రచారం చేశాయి. ఫలితాలు వెలువడిన తర్వాత కాంగ్రెస్ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఐదు స్థానాల్లో గెలిచిన హస్తం అభ్యర్థులు.. విజయ్ అభ్యర్థన మేరకు టీవీకేకు మద్దతు ఇస్తున్నట్లు, ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ బాటలోనే వామపక్షాలు టీవీకేకు మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు లైన్ క్లియర్ అయింది. టీవీకే 108, కాంగ్రెస్ 5, సీపీఐ 2, సీపీఐ(ఎం) 2, వీసీకే 2 సీట్లలతో విజయ్ బలం మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది.

## 'డిండి'ని వేగంగా పూర్తి చేయండి

### ఎస్ఎల్‌బీసీ కాలువల సామర్థ్యాన్ని పెంచాలి : నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



అమృత్ తెలంగాణ: డిండి ఎత్తిపోతల పథకం వేగంగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలసి ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఆఫ్ టెక్ పాయింట్ కు సంబంధించిన లెవల్ ఫిక్సేషన్ తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించిన పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 95 శాతం పనులు పూర్తి చేసిందని మంత్రి చెప్పారు.అయితే మూడు గ్రామాల పునరావాస సమస్యలు, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 180.14 హెక్టార్ల అటవీ భూమికి సంబంధించిన సమస్యల కారణంగా స్పిల్‌వేలో ఒక భాగం ఇంకా పూర్తి కాలేదన్నారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు గేట్ల ఏర్పాటు కోసం వెంటనే టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఎదుళ్ల రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల స్కీం అప్రోచ్ ఛానల్ కు నీటిని ఏ స్థాయిలో తీసుకు రావాలనే అంశంపై తుదినిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోతిరెడ్డిపల్లిలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ బ్యారేజ్ పనులను మే 15 నాటికి ఆర్థిక సంబంధిత అనుమతులు తీసుకుని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఏఎంఆర్‌పీ ఎస్ఎల్‌బీసీ ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2400 క్యూసెక్కుల నుంచి 4000 క్యూసెక్కులకు పెంచాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ హై లెవల్ కాలువకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనుల కోసం ప్రభుత్వం రూ.443 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తి చేసేందుకు సవరించిన అంచనాల తయారు చేసి హై పవర్ కమిటీ ముందు ఉంచేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సమీక్షలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్, జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్, ఈఎన్ సీ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ పక్కన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల కార్యాచరణ – ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జిల్లాలో రైతు వారోత్సవాలు అత్యంత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం రిమ్స్ ఆడిటోరియంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, జిల్లాలోని మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతి మత్స్యకారుడికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని, కేవలం సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా, చేపల ఉత్పత్తిలో ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. చేపల పెరుగుదలకు ఆటంకంగా మారిన చెరువుల్లోని అనవసరపు కలుపు మొక్కల తొలగింపుతో పాటు, చేపలకు సోకే వ్యాధుల నివారణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని, మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేపల పెంపకంలో తీసుకోవాల్సిన శాస్త్రీయ జాగ్రత్తలు, వ్యాధుల నివారణా చర్యలపై ఈ సందర్భంగా మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన ఉట్నూర్ మత్స్య మార్కెటింగ్ సొసైటీ కి సంబంధించిన ప్రొసిడింగ్ ను మత్స్య కారులకు కలెక్టర్ అందజేసి, అనతంరం స్టాల్ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి లాయక్ మొహియుద్దీన్, సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ప్రజాప్రతినిధులు, మత్స్య శాఖ అధికారులు, మత్స్యకారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బద్దం సాయి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ సోనాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సాయి రెడ్డి గారు ఇటీవలే స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ గారు ఈ రోజు వారి ఇంటికెళ్ళి వారి కుమారుడు బద్దం రవీందర్ రెడ్డి ని పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్, చింతల్ బోరి సర్పంచ్ గైక్వాడ్ శ్రీరాం, వజ్జర్ సర్పంచ్ ఆత్రం లక్ష్మణ్,కోట కే సర్పంచ్ సంగ్రామ్, డీసీసీ జిల్లా కార్యదర్శి లోలపు పోశెట్టి, హరి సింగ్, సీనియర్ నాయకులు గాజుల పోతన్న ముండే శ్రీధర్,తుల అజయ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, మౌలానా తదితరులు పాల్గొన్నారు

# బండారి అనూష-సతీష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష--సతీష్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గురువారం పట్టణంలోని వారి నివాసానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్వేత సతీష్ యాదవ్, అలీం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పశుపోషణే కీలకం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంలో పశుపోషణ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన –ప్రగతిప్రణాళికలో భాగంగా శుక్రవారం బేల మండలం సిరిసన్న గ్రామంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశు సంవర్ధక చికిత్స, అవగాహన, 'మేలు జాతి దూడల ప్రదర్శన' కార్యక్రమాలకు ఆదిలాబాదు శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా కలెక్టర్, సర్పంచ్, అధికారులు గోమాతకు పూజ కార్యక్రమాలు నిర్వహించి, వివిధ జాతుల పశువుల ప్రదర్శనను, మందుల స్టాళ్లను తిలకించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మేలు జాతి దూడలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచడం ద్వారా పాల దిగుబడి పెరిగి, రైతులకు అధిక లాభాలు వస్తాయన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కృత్రిమ గర్భధారణ (AI) వంటి ఆధునిక సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. దూడలు పుట్టినప్పటి నుండి వాటికి సరైన పోషకాహారం, సకాలంలో టీకాలు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన పాడి సంపదను పెంపొందించుకోవచ్చని రైతులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాడి రైతులకు అన్ని విధాలా అండగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' (99 రోజుల ప్రణాళిక)లో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. రైతులకు అవసరమైన మేలు రకం గడ్డి విత్తనాలు, గడ్డి కటింగ్ మిషన్లను ప్రభుత్వం అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత పాడి పరిశ్రమను ఉపాధి మార్గంగా ఎంచుకోవాలని, జిల్లాలోని పాడి రైతుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు పశువైద్య అధికారులు రైతులకు వివిధ సబ్సిడీ పథకాలు, టీకాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమంగా పెంచిన ముర్రా గేదె దూడలు, దేశీవాళీ ఆవు దూడల యజమానులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులుగా పాల క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జె.డి రామారావ్, జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ స్వామి, బేలా వ్యవసాయ అధికారి సాయి తేజా, బేలా పశువైద్య అధికారి దీప్ రథన్, ఎంపీఓ మహేష్ సర్పంచ్ కాత్యం పోచక్క ,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లిలో పశువైద్య శిబిరం నిర్వహణ




జగిత్యాల అమృత్ తెలంగాణ మే 08: సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ పశు వైద్య ఢ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పశువైద్య ఆరోగ్య శిబిరం శుక్రవారం నిర్వహించబడింది. ఈ శిబిరంలో రైతులు తమ పశువులకు ఉచితంగా టీకాలు, మందులు పొందారు. పశు సంరక్షణపై వైద్య అధికారులు అవగాహన కల్పించారు. గ్రామ పరిశుభ్రతపై కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, మరుగుదొడ్డి వినియోగంపై సూచనలు చేశారు. రేచపల్లి గ్రామ సర్పంచ్ ఈ శిబిరంలో పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: పట్టణంలోని బృందావన్ కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ పోశెట్టి కుమారుడు నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే తలమడుగు మండలం కోడద్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం లబ్ధిదారులు ధర్మపురి మీన– సుదర్శన్ నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, పరంకుష్,వెంకటేష్,అలీం,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూకపెల్లి వరద కాలువలో గుర్తు తెలియని మృతిదేహం



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 08: జిల్లా మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో శుక్రవారం రోజున వరద కాలువలో గుర్తుతెలియని మృతదేహం నీటిపై తేలియాడుతూ కనిపించింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు ప్రమాదవశాత్తు కాలువలో జారి పడ్డాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే విషయంపై విచారణ జరుగుతోంది. మృతుని వివరాలు తెలిసిన వారు మల్యాల పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# అకాల వర్షాలకు అధైర్య పడొద్దు, ప్రతి గింజా కొంటాం : జగిత్యాల జిల్లా కలెక్టర్: సత్యప్రసాద్



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 08: జిల్లాలో అకాల వర్షాల నేపథ్యంలో రైతులు అధైర్యపడొద్దని,

కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ భరోసా ఇచ్చారు. వర్షాలకు ధాన్యం కుప్పలు తడవకుండా టార్పాలిన్ కవర్లు వాడాలని,

తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు. మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాల దృష్ట్యా రైతులు చెట్లు, కరెంటు స్తంభాల వద్ద ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు

# గొల్ల మాడలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



గొల్ల మడ,లో డిసిఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ చేన్న వసంత

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండలంలోని గొల్ల మాడలో సర్పంచ్ చెన్న వసంత లస్మయ్య ,

చేతుల మీదుగా డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వినోద్ రెడ్డి,

ఉప సర్పంచ్ బట్టి భూమన్న, తిమ్మాపూర్ సర్పంచ్ డాక్టర్ రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు దీక్షిత్ పటేల్,

పంచాయతీ కార్యదర్శి ముత్తన్న, ఏఈఓ గణేష్, రైతులు చేన్న రాజు, నాకిడి గంగాధర్ సోన్న సెంటర్ ఇన్చార్జి గోస్కుల భూమయ్య, పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

అమృత్ తెలంగాణ మే 08: తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తిప్పాపురం వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.

# రిమ్స్ ఆడిటోరియంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా రైతు వారోత్సవాలు

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది:బోరంచు శ్రీకాంత్ రెడ్డి





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: పట్టణంలోని రిమ్స్ ఆడిటోరియంలో శుక్రవారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ, ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చెరువుల అభివృద్ధి, చేప పిల్లల పంపిణీ, మత్స్య సంపద పెంపు ద్వారా మత్స్యకార కుటుంబాలకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. మత్స్యకారులు ఆధునిక పద్ధతులను అవలంబించి ఉత్పత్తి పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ, చేపల వ్యాధి నిర్ధారణ, చేపల ఉత్పత్తి పెంపుపై అవగాహన కల్పించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల,రాయికల్ మండలాల్లో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గోన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ : పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





జగిత్యాల అమృత్ తెలంగాణ మే 08: అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన మూగల వరలక్ష్మి హరీష్ ,జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన బల్గూరి సరిత రవీందర్రావు,అంతర్గం గ్రామానికి చెందిన అల్లెపు రజిత శేఖర్ మరియు జ్యోతి నరేష్ ,జగిత్యాల పట్టణ 19వ వార్డు కి చెందిన బొల్లి పరమేశ్వరి శేఖర్ గార్ల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు,గాజంగినందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి,సర్పంచులు శీలం సురేందర్, పరుమల మల్లేష్ , పల్లపు గంగాధర్ ,శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ లావణ్య రాజేందర్, డిఈ సత్యనారాయణ ఎంపీవో రవి బాబు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,మాజీ సర్పంచులు మండల గ్రామ నాయకులు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాయికల్ మండలం ముటపల్లి గ్రామంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి,12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,రంగు ధను శ్రీ వంశీ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,ధైర్యం చెప్పిన జీవన్ రెడ్డి





జగిత్యాల అమృత్ తెలంగాణ మే 08: జిల్లా కేంద్రంలోని బీట్ మార్కెట్ లో అకాల వర్షానికి తడిసిన మక్కలను పరిశీలించారు. మాజీ మంత్రి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి,లారీలు రావడం లేదు అని రైతులు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు మక్కలు తూకం వేసినవి ఉన్నాయి ఆ సంచులు కూడా తడుస్తున్నాయి అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు స్పందించిన జీవన్ రెడ్డి గారు కలెక్టర్ మరియు ఎండీ మార్కుఫెడ్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు మార్కెట్ లోనే 3 గోదాముల కాళిగా ఉన్నాయి వాటిని కేటాయించాలి అని కోరారు లేదా నెట్టింగ్ వేయాలని సూచించారు గోదాములు కాళిగా ఉన్నాయి వాడచ్చు అని 3 గోదాములలో 1 గోదాము మక్కలకు కేటాయించాలని కోరారు స్పందించిన ఎండీ మార్కుఫెడ్ జిల్లా కలెక్టర్ వెంటనే లారీలు వచ్చేలా చూస్తాం అని అన్నారు ఈ రోజు మక్కలు తరలిస్తాం అని హామీ ఇచ్చారు అధికారులు అన్నారు బి ఆర్ ఎస్ నాయకు,కార్యకర్తలు, జీవన్ రెడ్డి తో ఉన్నారు.

# వివాహ మహోత్సవానికి హాజరైన డాక్టర్ రఘు





మెట్ పల్లి అమృత్ తెలంగాణ మే 8: గోధూర్ గ్రామానికి చెందిని వేముల రవీందర్రెడ్డి– లావణ్య గారి కుమారుడి వివాహం శుక్రవారం ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్ జరగగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహం చేసుకున్న సందర్భంగా నూతన వధూవరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన వెంట నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి సోమిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్ల కొండాపూర్ లో ఉచిత వైద్య శిబిరం



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 08: జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం

చేర్ల కొండాపూర్ గ్రామంలో శుక్రవారం, 2026 మే 8న ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ, షుగర్, జ్వర పరీక్షలు చేసి, మందులు ఉచితంగా అందించారు. గ్రామ సర్పంచ్ బాస లాస్య ఆనంద్, ఉప సర్పంచ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు

## అక్రమ పశువుల రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు
## అన్ని శాఖల అధికారులచే జిల్లా స్థాయి సమన్వయ సమావేశం
## ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గస్తులతో సమావేశం : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్– రాబోయే బక్రీద్ పండుగ జిల్లాలో ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిష్టమైన ఏర్పాట్లను పూర్తిచేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ గారు అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, భద్రతా చర్యలు మరియు సిబ్బంది మోహరింపుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అటుకునందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని, వ్యక్తిగత దాడులు లేదా గుంపుల దాడులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. బక్రీద్ పండుగను పరస్పర మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పూర్తి అనుమతులు తీసుకున్న తర్వాతనే పశువులను వధించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, సిఐలు బి సునీల్ కుమార్, నాగరాజు, పనిధర్, ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గానికి సంబంధించిన వారు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం నిల్వ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తుగా అదనపు స్థలాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, గోదాముల లభ్యత, రవాణా సౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని సూచించారు. నిల్వ సామర్థ్యం సరిపోని పక్షంలో ప్రైవేట్ గోదాములు, ఇతర ఖాళీ ప్రదేశాలను గుర్తించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు అవసరమైన మేర లారీలు, హమాలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్రాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయాల్లో సరిపడా లైటింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం తూకంలోనూ, రవాణాలోనూ ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణనపై అవగాహన కల్పించేందుకు భారీ మారథాన్ నిర్వహణ

## జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్మల్ పట్టణంలో భారీ మారథాన్ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ఈ మారథాన్‌ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రగతి, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి జనగణన అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని తెలిపారు. జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక చేపడుతుందని వివరించారు. జనగణన–2027లో భాగంగా ప్రతి పౌరుడు "స్వీయ గణన'' (Self-Enumeration) విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవాలని కోరారు.

అవగాహన లేని వారికి ఇతరులు సహకరించాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, సి పి ఓ జీవరత్నం, డి వై ఎస్పీ ఓ కాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ఎల్‌డీఎం రామ్ గోపాల్, డీపీఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పీజీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన, జువ్వడి కృష్ణారావు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 8 ఈరోజు ఇబ్రహీంపట్నం మండలం వ్యవసాయ మార్కెట్ ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ జువ్వడి కృష్ణారావు తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించి వెంటనే ధాన్యాన్ని దగ్గరున్న గోదాములకు చేర్పించాలని సంబంధిత అధికారులను మార్క్ ఫెడ్ డిఎం తో మాట్లాడి ధాన్యాన్ని పంపించే ఏర్పాట్లు మరియు భార్దన్ లేకపోవడంతో బార్ధన్ కూడా ఇప్పించాలని అధికారులను చెప్పడం జరిగింది మార్కెట్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఇక్కడ కొంత లారీ కొరత కూడా ఉండటంతో లారీలను కూడా మాట్లాడి తొందరగా ధాన్యాన్ని పంపించే విధంగా ఏర్పాట్లు చేయాలని DMS రాజేందర్ కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, కోరుట్ల ఏఎంసి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగాధర్, నూతన సర్పంచులు పోనకంటి వెంకట్, తరి రామానుజన్, ఏఎంసీ డైరెక్టర్లు బూస రాజేశ్వర్, అశోక్, గుమ్మల రమేష్, తిమ్మని రాములు, రాజారెడ్డి, భూమరెడ్డి, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, కంతి ప్రమోద్, సందరెడ్డి,జగన్,శ్రీను,రమేష్, మరియు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# తెల్ల జొన్న పండించిన రైతులు ఆందోళన చెందవద్దు.. ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

## షెడ్యూల్ ప్రకారం మార్కెట్ కు తీసుకురావాలిలివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో తెల్ల జొన్నల కొనుగోళ్లు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

రైతులు షెడ్యూల్ ప్రకారం కాకుండా నేరుగా మార్కెట్‌కు పంటను తీసుకొచ్చి ఇబ్బందులు పడవద్దని సూచించారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం రైతులు తమ పంటను మార్కెట్ యార్డుకు తీసుకురావాలని, అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 8, 2026: వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గుడిపేట, సబ్బపల్లి, గొల్లపల్లి, పెద్దంపేట, దొనబండ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో హాజీపూర్ మండలంలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సుముఖ గోదాం సామర్థ్యం 35 వేల మెట్రిక్ టన్నులు ఉండగా దాదాపు 50 హమాలీల ద్వారా ధాన్యం దిగుమతి, నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రోజుకు 15 లారీలు రావాల్సి ఉండగా ప్రస్తుతం 12 లారీల ధాన్యం దిగుమతి అవుతుందని, ఇప్పటి వరకు 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, మాసాంతం వరకు 80 శాతం కొనుగోలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం తప్ప, తాలు, మట్టి గడ్డలు, తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ధ్రువీకరించుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ గోదామును సందర్శించి ధాన్యంహొహొనిల్వ చేసే ప్రదేశం, అనుకూల పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా వేములవాడలో బీఆర్ఎస్

అమృత్ తెలంగాణ : తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ గుండాల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ చౌక్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి "బీజేపీ గుండాలారా ఖబర్దార్" అంటూ నినాదాలు చేశారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీజేపీ గుండాలు హత్యాయత్నం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని ఆరోపించారు. కరీంనగర్ పట్టణంలో గన్‌లతో దొంగతనాలు జరుగుతున్నా కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే స్థాయి నాయకులకే రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ మండిపడ్డారు. అభివృద్ధిపై రాజకీయ చర్చలు జరగాలని, భౌతిక దాడులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనం, క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిపై బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ట్రెడిషనల్ గాళ్ ఐశ్వర్య లక్ష్మి నయా లుక్....



తెలుగు తమిళ మలయాళ పరిశ్రమల్లో వరుస చిత్రాల్లో నటిస్తోంది ఐశ్వర్య లక్ష్మి. నటిగా ఇప్పటికే తనదైన మార్క్ విలక్షణ నటనతో అలరించిన ఈ బ్యూటీ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. ఇటీవలే గ్రేట్ వెటరన్ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ -1 (పీఎస్ 1)లో అద్భుత పాత్రతో ఆకట్టుకుంది. కార్తీతో లక్ష్మి రొమాన్స్ ఆకట్టుకుంది.ప్రస్తుతం ఈ భామ మమ్ముట్టి- దుల్కార్ సల్మాన్ లాంటి టాప్ స్టార్లు నటిస్తున్న మలయాళ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు ఐశ్వర్య లక్ష్మి నటించిన తదుపరి చిత్రం కుమారి ఈ శుక్రవారం థియేటర్లలోకి విడుదలై ఆకట్టుకుంది. అలాగే ఐశ్వర్య లక్ష్మి- నవీన్ చంద్ర- కార్తీక్ సుబ్బరాజ్ -చారుకేష్ శేఖర్ వారి తెలుగు చిత్రం అమ్ము ఓ ప్రయోగం. ఇది గృహహింస బాధితురాలి వెతలపై సినిమా. అమెజాన్ ప్రైమ్ వీడియో మొదటి తెలుగు ఒరిజినల్ ఫీచర్ ఫిల్మ్ అయిన అమ్ము తో తెలుగులో అడుగు పెట్టింది.ఐశ్వర్య తన భర్త (నవీన్ చంద్ర) నుండి గృహహింసను ఎదుర్కొంటున్న మహిళగా నటించింది. ఒక పోలీసు నేరస్థుడు అయినప్పుడు అమ్ము ఎక్కడికి వెళుతుంది? అక్టోబర్ 19 నుంచి ఈ సిరీస్ ఓటీటీలో ప్రసారం అవుతోంది. దర్శకనిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ ఈ క్రియేటివ్ స్టోరీతో నిర్మాతగా మారారు. ఈ చిత్రానికి అతని అసోసియేట్ చారుకేష్ శేఖర్ దర్శకత్వం వహించారు.ఇక సోషల్ మీడియాల్లోను ఐశ్వర్య లక్ష్మి జోరుగానే ఉంది. అయితే ఇక్కడ ఇతర నాయికలతో పోలిస్తే ఎంతో ట్రెడిషనల్ అవతార్ లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఐషూ ఎంచుకున్న వైట్ అండ్ వైట్ డ్రెస్ దానికి కాంబినేషన్ గా పచ్చలు పొదిగిన ముత్యాల హారంతో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. నటనలో మేటి అని నిరూపిస్తున్న ఈ బ్యూటీ మునుముందు టాలీవుడ్ లో మరింతగా మెరుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లెటజ్ వెయిట్ అండ్ సీ..

# మందాకినీపై కేసు వేయాలట..



నటి డిమాండ్ ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. 90లలో హిందీ చిత్రసీమతో పాటు తెలుగు, తమిళ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సూపర్ స్టార్ కృష్ణ నటించిన చిత్రంలో మందాకిని నటన, గ్లామర్ షోని తెలుగు ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోలేరు. గ్లామర్ ఎలివేషన్ కి హద్దులు నిర్దేశించిన రోజుల్లోనే మందాకిని అందాల ఆరబోతతో యువతరాన్ని వెర్రెత్తించింది. అయితే ఇప్పుడు ఈ నటిని అరెస్ట్ చేయాలని కోరుతోంది మోడ్రన్ డే నటి గెహనా వశిష్ఠ్. ఇటీవల ఓటీటీ షోలో అసభ్యత కారణంగా మహిళా కమీషన్ ఆగ్రహానికి గురైన తన టీమ్ కి మద్దతుగా నిలుస్తూ గెహనా వశిష్ఠ్ చేసిన కామెంట్లు ఇప్పుడు చర్చగా మారాయి. హౌస్ అరెస్ట్ షో అసభ్యత, అశ్లీల భంగిమల కారణంగా.. హోస్ట్ అజాజ్ ఖాన్, ఉలు యాప్ సీఈవోలకు మహిళా కమీషన్ సమన్లు పంపడంతో ఇది చర్చగా మారింది. ఈ సందర్భంగా హౌస్ అరెస్ట్ నటి గెహనా వశిష్ఠ్ మాట్లాడుతూ... సినిమాల్లో రెచ్చిపోయి కనిపించే ప్రియాంక చోప్రా, రాధికా ఆప్టే, రణ్ వీర్ సింగ్ లపైనా కేసులు నమోదు చేయాలని, హద్దులు చెరిపేసిన శృంలిగార సన్నివేశాల్లో నటించిన నాటి మేటి నటి మందాకినిపైనా ఆరోపణలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వారంతా గ్లామర్ షో చేసారు. కానీ వారిపై ఎందుకు మీరంతా ఆరోపించలేదు? అని కూడా నిలదీసారు గెహనా. లక్షలాది మంది ఫాలోవర్స్ ఉన్న వారిని కూడా సమానంగా ట్రీట్ చేయాలి కదా? అని అడిగారు. నీలిచిత్రాలు చూసేవారిపై ఎందుకు చర్యలు తీసుకోరు? డిజిటల్ రంగంలో సెన్సార్ షిప్ ఎందుకు లేదు? అని కూడా ప్రశ్నించారు. హౌస్ అరెస్ట్ ప్రచార వీడియోలో అసభ్యత కారణంగా ఈ వివాదం మొదలైంది. ఈ వివాదంపై నటి గెహనా వశిష్ఠ్ తనదైన శైలిలో స్పందించింది. మేటి కథానాయిక మందాకిని 1980లలో పాపులర్ నటి. దశాబ్దం పాటు అగ్ర కథానాయికగా కొనసాగింది. కానీ వ్యక్తిగత జీవితంలో గ్యాంగ్ స్టర్ దావూద్ ఇబ్రహీంతో ముడిపెడుతూ కథనాలు రావడంతో కెరీర్ నాశనం అయింది. 2006లో తన 82 వయసులో మందాకిని మరణించారు.

# మన సూపర్ హీరోల్ని చూసి విజిల్స్ వేస్తాను: నాగార్జున



ఒక వ్యక్తి తన పిడికిలిని పైకి ఎత్తితే 20 మంది పడిపోతారు.. అది అసాధారణంగా కనిపిస్తుంది! అని మీరు అనవచ్చు. ఈ సౌత్ సినిమాలన్నీ బాక్సాఫీస్ రికార్డులను సృష్టించాయి. నటీనటులు సాంకేతిక నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా ఈ సినిమాలన్నీ మాతృభాషలో కంటే హిందీ బెల్ట్ లో భారీ వసూళ్లను సాధించాయి. తాజాగా వేవ్స్ 2025 సమ్మిట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. తాను థియేటర్లలో ఇలాంటి సినిమాలు, పాత్రలను చూసేందుకు ఇష్టపడతానని అన్నారు. సినిమాలు రెండూ తెలుగులో కంటే ఉత్తరాదిలో ఎక్కువ డబ్బు సంపాదించాయి. పుష్ప లాంటి కథలను మనం ఇంతకు ముందు తెలుగులో చూశాము. కానీ పుష్ప సినిమాలో లార్జర్ దేన్ లైఫ్ హీరో కనిపించాడు. ఉత్తరాదిలో – బీహార్, యుపి, పంజాబ్ ప్రజలు పుష్పరాజ్ .. కెజిఎఫ్ రాకీభాయ్ .. బాహుబలి వంటి లార్జర్ దేన్ లైఫ్ హీరోలను చూడాలనుకున్నారు. భారతీయ ప్రజలు ఒత్తిళ్లను అధిగమించేందుకు సినిమా తెరలపై మాయాజాలాన్ని చూడాలనుకుంటున్నారు. లార్జర్ దేన్ లైఫ్ పాత్రలతో పాటు మంచి కథను జోడించి సినిమాలు తీస్తే బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించడం సాధ్యమేనని నాగ్ అన్నారు.




# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com